# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శుక్రవారం 26-12-2025 పేజీలు : 11


వరంగల్ :

యాసంగి సీజన్ ఆరంభం కావడంతో రైతు భరోసా కింద ప్రభుత్వం అందజేసే పెట్టుబడి సాయం ఎప్పుడు వస్తుందా అని రైతులు ఎదురు చూస్తున్నారు. రైతు భరోసా కోసం రాష్ట్ర వ్యాప్తంగా యాసంగిలో పంట సాగు భూములను శాటిలైట్ మ్యాపింగ్ పూర్తి చేయాల్సి ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రకటించడంతో అసలు ఈ సీజన్‌కు రైతుభరోసా డబ్బులు ఇస్తారా లేదా అనే అనుమానాలు నెలకొన్నాయి. యాసంగి సీజన్ ఆరంభమై నెల రోజులు కావస్తున్నది. ఇప్పటి వరకు ప్రభుత్వం రైతుభరోసా గురించి ప్రస్తావించకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో పట్టా భూములు కలిగిన రైతులకు ప్రతీ సీజన్‌కు పెట్టుబడి సాయాన్ని అందించాలని గత ప్రభుత్వ హయాంలో 2018 యాసంగి సీజన్ నుంచి రైతుబం?ధు పథకాన్ని తీసుకవచ్చారు. మొదట ఈ పథకం ద్వారా ఎకరానికి 4 వేల రూపాయల చొప్పున అందజేయగా, ఆ తర్వాత సీజన్ నుంచి 5 వేల రూపా యలకు పెంచారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే రైతుభరోసా పథకం కింద ఎకరానికి రెండు పంటలకు కలిపి 15 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయా న్ని అందజేస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు అధికా రంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా నిలిచిపోయిన రైతుబంధు పథకం డబ్బులను 2024 జనవరిలో రైతుల ఖాతాల్లో జమ చేసింది. అదే ఏడాది వానాకాలం సీజన్‌లో ప్రభుత్వం రైతుభరోసా కింద రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించ లేదు. 2 లక్షల రూపాయల వరకు పంట రుణాలను మాఫీ చేశారు. ఈ ఏడాది జనవరిలో రైతుభరోసా పథకాన్ని ఆరంభించి నప్పటికీ, 3 ఎకరాల భూములు కలిగిన వారికి మాత్ర మే రైతు భరోసా పథకం డబ్బులను రైతుల ఖాతాల్లో వేశారు.




# రైతుభరోసా కోసం నిరీక్షణ..!

## ఎస్సారెస్పీ కేనాల్ కాలువా కబ్జా స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు

4 లో..



## ఎమ్మెల్యే దొంతిపై సొంత పార్టీ సెగ

**కాంగ్రెస్‌లో ముదిరిన విభేదాలు**

**నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి**

**అసమ్మతి నేతల డిమాండ్**

చెన్నారావుపేట డిసెంబర( ప్రజా జ్యోతి) : నర్సంపేట నియోజకవర్గంలోని చెన్నారావుపేట మండల కేంద్రంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తీరుపై నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు భగ్గుమన్నాయి. సొంత మండలంలోని కీలక నేతలు ఎమ్మెల్యే వైఖరికి నిరసనగా గళమెత్తారు. గురువారం నిర్వహించిన పత్రిక సమావేశంలో వారు ఎమ్మెల్యేపై సంచలన ఆరోపణలు చేస్తూ, తక్షణమే ఆయన తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.గత రెండేళ్లుగా ఎమ్మెల్యే మాధవరెడ్డి పార్టీ కార్యక్రమాలకు, ముఖ్యమంత్రికి దూరంగా ఉంటూ నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను బలహీనపరిచారని నేతలు ఆరోపించారు. ఎన్నికల సమయంలో తల్లి మరణించిన



సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకుని, ముఖ్యమంత్రి చేత ప్రచారం చేయించుకుని గెలిచారని విమర్శించారు. పార్టీ కంటే తన వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ధ్వజమెత్తారు.సొంత గ్రామమైన

మిగతా 3తలో...

## కుంట అనిల్ ను వేద ఆసుపత్రిలో పరామర్శించిన రాయపర్తి సర్పంచ్

**గారే సయేంద్ర బిక్షపతి**



**రాయపర్తి డిసెంబర్ 24 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం రాయపర్తి గ్రామానికి చెందిన వార్డు సభ్యులు కుంట రాంబాబు తమ్ముడు కుంట అనిల్ ఇటీవల హైద్రాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి హనుమకొండ వేద ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా గురువారం అతనిని పరామర్శించిన సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి.ఈ కార్యక్రమంలో అతని వెంట పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ కుంట రమేష్, మైనార్టీ మండల అధ్యక్షులు అఫ్రోజ్ , మాజీ ఉప సర్పంచ్ మహమూద్, వార్డు సభ్యులు కుంట రాంబాబు, చేగొండ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి మన్నా చర్చిలు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు



**రాయపర్తి డిసెంబర్ 25 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని మన్న చర్చి లో గురువారం క్రిస్మస్ వేడుకలలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దేశాల మేరకు మన్నా చర్చి ప్రార్థనలలో క్రిస్టమస్ సందర్భంగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగిందని అన్నారు.విశ్వమానవాళికి ప్రేమ, కరుణ పంచిన క్రీస్తు పుట్టినరోజు సందర్భంగా క్రిస్టియన్ సోదరులు గౌరవంగా జరుపుకొనే పండుగ క్రిస్మస్ పండుగ వేడుకలలో ముఖ్య అతిధిగా పాల్గొని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన రేకుల షెడ్డును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపినారు.ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, చర్చి ఫాస్టర్ నిల్సన్,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, మండల పార్టీ ముఖ్య నాయకులు ఐత కుమార్, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఐత రవి, గారె విష?, పిరని రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారులు కరెంటు స్తంభాల పునరుద్ధరణ చేపట్టాలి



**చిట్యాల( ప్రజా జ్యోతి) డిసెంబర్ 25:** మండల కేంద్రంలోని వ్యాపార సముదాయంలో నిరంతరం విద్యుత్ వైర్లకు ఆటగా కలవడం వ్యాపారస్తులు తీవ్ర రాష్ట్రానికి గురవుతున్నట్లు వర్తక సంఘం అధ్యక్షులు గుర్రపు తిరుపతి గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని చౌరస్తాలో రోడ్డుకు ఒక ప్రక్క మాత్రమే కరెంటు పోల్స్ ఉండడం వల్ల రోడ్డుపై భాగం నుంచి వచ్చిన విద్యుత్ వైర్లకు భారీ వాహనాల రాకపోకలతో నిరంతరం వైర్లు తెగిపోవడం అంతరయం కలగడం జరుగుతుందన్నారు గతంలో పలుమార్లు ఉన్నతాధికారులకు విన్నవించుకున్న సమస్య పట్ల శ్రద్ధ వహించడం లేదని తెలిపారు ఇప్పటికైనా చౌరస్తాలోని వ్యాపారస్తులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు సమస్యలు పరిష్కరించకపోతే వర్తక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

# మచ్చాపూర్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**సంగెం,గీసుగొండ,డిసెంబర్25(ప్రజాజ్యోతి):** మండలంలోని మచ్చాపూర్ గ్రామంలో స్థానిక చర్చిలో పాస్టర్ దేవిడ్ బ్రైనార్డ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను గురువారం రోజున భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇటీవల గీసుకొండ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన వీరగోని రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ సంబరాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఏసుప్రభు లోకానికి అందించిన ప్రేమ,కరుణ,అనురాగం,సేవాభావం ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణలోకిరావాలని పిలుపునిచ్చారు.భయానికి బదులు భక్తి,నిరాశకు బదులు విశ్వాసం మన జీవితాలకు దారి చూపుతాయని తెలిపారు.ఏసుప్రభు బోధించిన త్యాగం,సోదరభావం,సేవా గుణాలు సమాజ ఐక్యతకు మార్గదర్శకమని పేర్కొన్నారు.సంఘ కాపరి బొల్లి భాస్కర్ ఇటీవల వార్డు సభ్యులుగా గెలుపొందగా ఆయనను సన్మానించారు.సంఘం సభ్యుల అభ్యర్థన మేరకు సంఘా అభివృద్ధికి కొండా దంపతులతో సహకారంతో చర్చి నిర్మాణానికి నిధులు మంజూరు చేపిస్తామన్నారు.అనంతరం గ్రామములో ఇటీవలి రాజ్ కుమార్ నేతృత్వంలో స్థానిక ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులను,గెలుపొందిన సభ్యులను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమములో కొమ్మాల సర్పంచ్ కన్నెబోయిన యమున ప్రవీణ్,సొసైటీ మాజీ చైర్మన్ కక్కెర్ల శ్రీనివాస్,ఉప సర్పంచ్ కోట ప్రమోద్,వేల్పుల మమత,గటికే నాగరాజు,మర్రి కుమారస్వామి,నమైండ్ల రవి,బొల్లి ప్రభాకర్,భాస్కర్,రాజేష్,పుష్ప,వసుదేవుడు,రాజు,విజయ,సునీత, కవిత, స్వప్న,రాజు,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బి టి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్

**గారే సయేంద్ర బిక్షపతి**



**రాయపర్తి డిసెంబర్ 25 ప్రజా జ్యోతి:**వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రం శివారు లోని గుబ్బడి తండాలో బీటీ రోడ్డు పనులను గారె సహేంద్ర బిక్షపతి గురువారం టెంకాయలను కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని గ్రామాన్ని అని రంగాలలో అభివృద్ధి శాఖ నడిపిస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మచ్చ రమేష్ వార్డు సభ్యులు గారె కల్యాణి, పి ఏ సి ఎస్ మాజీ డైరెక్టర్ కుంట రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కళ్యాణ్ గౌడ్, ఎస్ టి సెల్ అధ్యక్షులు గుగులోతు నరేందర్, హుస్సేన్ నాయక్, తిరుపతి, నర్సింహా, శంకర్, బాలాజీ, వీరన్న, మోహన్, గౌస్ ఖాన్, చెగొండ ప్రశాంత్, బక్కతట్ల శేఖర్ తండావాసులు, కారోబార్ మల్లయ్య, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## అటల్ జి ఆశయ సాధనకు అంకితమవుదాం

**-అటల్ జీ సేవా ఫౌండేషన్ ఫౌండర్ ములుక ప్రసాద్ వాజ్ పాయ్ పిలుపు**



**సంగెం,గీసుగొండ,డిసెంబర్(ప్రజాజ్యోతి):** భరతమాత ముద్దుబిడ్డ బిజెపి భీష్మ పితామహుడు ఆజన్మాంత బ్రహ్మచారి కవి కర్మయోగి అజాత శత్రువు భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ శత జయంతి జాతీయ సుపరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని అటల్ జీ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అటల్ జీ సేవా ఫౌండేషన్ ఫౌండర్ ములుక ప్రసాద్ వాజ్ పాయ్ విచ్చేసి మాట్లాడుతూ..భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 78 వసంతాలు పూర్తి చేసుకున్నప్పటికీ ప్రజాస్వామ్య దేశంగా ఇంకా ఎంతో ప్రగతిని అభివృద్ధిని సాధించాలని దీనికి అటల్ జీ లాంటి మహోన్నతమైన నాయకులను ఆదర్శంగా తీసుకొని యువత రాజకీయాల్లోకి రావాలని గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా ముందుకు కొనసాగాలని నేటి ఎన్నికల రాజకీయ వ్యవస్థలో కులం ధనం ప్రాధాన్యత రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ బిజెపి లాంటి జాతీయవాద సిద్ధాంత పరమైన పార్టీలు యువతకు అండగా ఉండి ఏకాత్మత మానవతావాదమే మార్గంగా అంత్యోదయమే లక్ష్యంగా ప్రపంచం మెచ్చిన నాయకుడు నరేంద్ర భారత ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రజలకు వివరించి తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలో రావడానికి ప్రతి బిజెపి కాషాయ కార్యకర్తలు సైనికుల వలె పనిచేయాలని రాబోవు స్థానిక ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా ఐక్యతతో పని చేయాలని పిలుపునివ్వడమైనది.ఈ కార్యక్రమంలో గీసుకొండ బిజెపి స్థానిక నాయకులు కత్తి వెంకటేశ్వర్లు కత్తి హేమలత ముల్క సత్యనారాయణ కందికొండ ప్రదీప్ చాపర్తి నవీన్ చాపర్తి అనిల్ కోట అనిల్ శ్రీరామోజు విక్రమచారి పోగాకు సదానందం గౌడ్ వటుకుల గోపి పాకనాటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు చెక్కులు పంపిణీ చేయనున్న శాసనసభ్యులు

**సత్యనారాయణ రావు**



**చిట్యాల( ప్రజా జ్యోతి ) డిసెంబర్ 25,** మండల కేంద్రంలోని రైతు వేదికలో నేడు 10 గంటలకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమానికి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలిపారు. మండలంలోని నాయకులు నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు వార్డ్ మెంబర్లు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు యూత్ నాయకులు మహిళ నాయకులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## భక్తిశ్రద్ధలతో శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**చెన్నారావుపేట డిసెంబర్ 25 ( ప్రజా జ్యోతి) :** చెన్నారావుపేట మండల కేంద్రంలోని అయ్యప్ప స్వాములు గురువారం ఉదయం శబరిమల యాత్రకు భక్తిశ్రద్ధలతో బయలుదేరి వెళ్లారు. మండల కేంద్రానికి చెందిన పలువురు భక్తులు మాలధారణ పూర్తి చేసుకొని, సంప్రదాయబద్ధంగా ఇరుముడికట్టుకొనిఅయ్యప్పసన్నిధానానికిప్రయాణమయ్యారు. శబరిమలకు వెళ్లిన వారిలో గురుస్వామి గోడిశాల సురేందర్ గౌడ్, ఆకుల మనోహర స్వామి, చెవ్వా సంపత్ కుమార్ స్వామి, మరియు డి. అజయ్ స్వామి ఉన్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, మంగళ వాయిద్యాల నడుమ స్వాములకు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో లక్క స్వామితో పాటు పలువురు మహిళా భక్తులు, గ్రామస్తులు పాల్గొని స్వాములకు శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామియే శరణం అయ్యప్పనామస్మరణతో మండల కేంద్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## 15వ డివిజన్ మొగిలిచర్లలో ఘనంగా వాజ్ పేయ్ జయంతి వేడుకలు

**-అటల్ బిహారీ వాజ్ పాయ్ అడుగుజాడల్లో నడవాలి-బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్**



**సంగెం,గీసుగొండ,డిసెంబర్25(ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచర్లలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ బిల్లా రమేష్ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధాని,భారతరత్న అటల్ బిహారీ వాజ్పాయ్ 100వ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించి పండ్లు,స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్ మాట్లాడుతూ..భారతదేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ మన దేశ పౌరుషాన్ని,పరాక్రమాన్ని,పోరాట ప్రతిభను ప్రపంచానికి నలుమూలల పరిచయం చేసిన ధీరోదాత్తుడు,ప్రోక్రాన్ అను పరీక్షలతో అగ్రదేశాల వెన్నులో వణుకు పుట్టించిన దురంధరుడు,సుపరిపాలనకు నిలువెత్తు రూపం అని ప్రతి కార్యకర్త,యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు,ఆడే రమేష్,కామగోని రఘుపతి,డివిజన్నాయకులునమ్ముతాబాజీ రామకృష్ణ,లెంకలపల్లి స్వామి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 16వ డివిజన్ లో ఘనంగా అటల్ బిహారీ వాజ్ పేయ్ జయంతి వేడుకలు

**-కేక్ కట్ స్వీట్లు పంపిణీ చేసిన బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు**




**సంగెం,గీసుగొండ,డిసెంబర్(ప్రజాజ్యోతి):** దేశానికి సరికొత్త దశ దిశ అందించిన మహోన్నత వ్యక్తి ప్రధాని వాజ్ పేయ్ అని,తన పదవికే వన్నె తెచ్చిన నేత గొప్ప వక్త,కవి,రచయిత,మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి అని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జీ.కే.రాంబాబు అన్నారు. బుధవారం రోజున వాజ్ పేయ్ జయంతి సందర్భంగా 16వ డివిజన్ ధర్మారంలో మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులుజాలిగాపుప్రసన్న రాంప్రసాద్,జిల్లా కౌన్సిల్ మెంబెర్ గోదాసి అశ్విని కుమార్,జిల్లా సీనియర్ నాయకులు అరే కుమార్,సుంకరి రాజు,డివిజన్ ప్రధాన కార్యదర్శి సంకతల శ్రీనివాస్,డివిజన్ సీనియర్ నాయకులు బైకని వెంకటేష్,భూత్ అధ్యక్షులు పొలాబోయిన నవీన్,గోదాసి లింగమూర్తి,తోగరు రాజకుమార్,డివిజన్ నాయకులు వీరేశం,విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే వాటర్ ప్లాంటు మరమ్మత్తు చేయించిన సర్పంచ్

**మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి**

**చెన్నారావుపేట డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యకు నూతన సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి సత్వర పరిష్కారం చూపారు. గత 25 రోజులుగా స్థానిక వాటర్ ప్లాంటు మోటార్ పాడైపోవడంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లి, ఒక్కో వాటర్ క్యాన్ కోసం 15 నుండి 20 రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని స్థానిక నాయకులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను గుర్తించిన సర్పంచ్ శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి తక్షణమే స్పందించారు. పాడైపోయిన వాటర్ ప్లాంటు మోటార్ను రిపేర్ చేయించారు. నీటి సరఫరాకు ఆటంకం కలుగకుండా ప్లాంటు కాలువ (ట్రెంచ్) మరమ్మత్తులను పూర్తి చేయించారు. దీంతో 25 రోజుల నుండి పడుతున్న నీటి కష్టాలు తీరడంతో ఎస్సీ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలిపారు. పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రజా సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడంపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బందితో పాటు బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి సాధు నర్సింగరావు, నాయకులు జంగిలి రమేష్, బారపాక నవీన్, అందె లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతిపై సొంత పార్టీ సెగ

**కాంగ్రెస్‌లో ముదిరిన విభేదాలు**

**నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి**

**అసమ్మతి నేతల డిమాండ్**



**చెన్నారావుపేట డిసెంబర( ప్రజా జ్యోతి) :** నర్సంపేట నియోజకవర్గంలోని చెన్నారావుపేట మండల కేంద్రంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తీరుపై నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు భగ్గుమన్నాయి. సొంత మండలంలోని కీలక నేతలు ఎమ్మెల్యే వైఖరికి నిరసనగా గళమెత్తారు. గురువారం నిర్వహించిన పత్రిక సమావేశంలో వారు ఎమ్మెల్యేపై సంచలన ఆరోపణలు చేస్తూ, తక్షణమే ఆయన తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గత రెండేళ్లుగా ఎమ్మెల్యే మాధవరెడ్డి పార్టీ కార్యక్రమాలకు, ముఖ్యమంత్రికి దూరంగా ఉంటూ నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను బలహీనపరిచారని నేతలు ఆరోపించారు. ఎన్నికల సమయంలో తల్లి మరణించిన సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకుని, ముఖ్యమంత్రి చేత ప్రచారం చేయించుకుని గెలిచారని విమర్శించారు. పార్టీ కంటే తన వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ధ్వజమెత్తారు. సొంత గ్రామమైన అమీనాబాద్‌లో కనీసం తన వార్డులో కూడా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోలేని స్థితిలో ఎమ్మెల్యే ఉన్నారు. అమీనాబాద్ సర్పంచ్ అభ్యర్థి గెలుపు కోసం రూ. 50 లక్షలు ఖర్చు చేశారని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలోని మేజర్ పంచాయతీలు, మండల కేంద్రాల్లో పార్టీ ఘోరంగా ఓడిపోవడానికి ఎమ్మెల్యే అసమర్థతే కారణమని మండిపడ్డారు. సస్పెండ్ చేసే అధికారం ఆయనకు లేదు! పార్టీలో తాము మాధవరెడ్డి కంటే సీనియర్లమని, నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలమైన తమను సస్పెండ్ చేసే అధికారం ఆయనకు లేదని నేతలు స్పష్టం చేశారు. పార్టీ వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ దొంతి మాధవరెడ్డి వెంటనే రాజీనామా చేయాలని, లేనిపక్షంలో అధిష్టానమే జోక్యం చేసుకుని ఆయనపై సస్పెన్షన్ వేటు వేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల స్థాయి ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోపనపల్లి గ్రామంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

**-కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించిన సర్పంచ్ నాంపల్లి విజయ-అశోక్**



**పర్వతగిరి,డిసెంబర్25(ప్రజాజ్యోతి):** మండలంలోని గోపనపల్లి గ్రామంలో క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం రోజున ఐపిసి ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ నాంపల్లి విజయ అశోక్ హాజరై కేక్ కట్ చేసి క్రిస్టమస్ వేడుకలు ప్రారంభించారు. అనంతరం నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్ ప్రభాకర్,తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య,పార్టీ అధ్యక్షుడు,మిట్టపల్లి నాగార్జున,వార్డు మెంబర్లు,రోడ్డ దిలీప్,అల్లాడి సుజాత,నాంపల్లి నీలమ్మ,యూత్ అధ్యక్షుడు కారింగుల రాము,కార్యకర్తలుగొల్లపల్లితిరుపతి,ఆకులసతీష్.శ్రీధర్,రవికుమార్,లోకేష్,అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ యూత్ కమిటీ ఎన్నిక

**జిల్లా యూత్ ఉపాధ్యక్షులు ముద్రవేని సురేష్**

**మండల ప్రధాన కార్యదర్శి చొప్పరి రాజు**

**మండల యూత్ అధ్యక్షులు ఆకుల సతీష్**



**మల్హర్ డిసెంబర్ 25 ప్రజాజ్యోతిః**
మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని తాడిచెర్ల లో ముదిరాజ్ యూత్ సభ్యులు 150 మంది తో జిల్లా యూత్ ఉపాధ్యక్షులు ముద్రవేని సురేష్, మండల ప్రధాన కార్యదర్శి చొప్పరి రాజు, యూత్ మండల అధ్యక్షులు ఆకుల సతీష్ ఆద్వర్యంలో గ్రామ యూత్ కమిటీ ఏన్నికొవడం జరిగింది. అద్యక్షులు గా ఆకుల సంతోష్,ఉపాధ్యాయులు ఆకుల రాకేష్, ప్రధాన కార్యదర్శి గోస్కుల ప్రశ్రాంత్, కోశాధికారిగా కుంట శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శిగా గంగుల తిరుపతి, ముఖ్య సలహాదారు లుగా బొనగిరి చరణ్ ప్రచార కార్యదర్శిగా ఆకుల మహేష్, సోషల్ మీడియా ఇంచార్జీగా మల్లెవేని రమేష్, కుంట నరేష్,గౌరవ అధ్యక్షులుగా ఉదరి సంపత్, చిగిరి నగేష్, బొనగిరి లక్ష్మణ్, గౌరవ సలహాదారుగా సిద్ధి రాము, తిప్పనవేని రాజు, కార్యవర్గ సభ్యులుగా ఆకులు నవీన్, బొంతల కార్తిక్, తిప్పని శ్రావణ్, గరిగంటి హరీష్, ఆకుల ఓంకార్, కారుపాకల మహేష్, ఆకుల రవిందర్, ముద్రవేని శ్రావణ్, చిగురు మధు, డోల్క కుమార్, కుంట రమేష్, చొప్పరి మురళి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం తరపున ఎలాంటి సమస్యలు పరిష్కారం కొరకై పాటుపడుతామని గ్రామ సమస్యలలో ముందుండి పోరడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పెద్దమనుషులు ఆకుల నర్సింగం, గంగుల శ్రీనివాస్, ఆకుల రాజయ్య, బొనగిరి రాజయ్య, అధిక సంఖ్యలో ముదిరాజ్ కులస్థులు పాల్గొన్నారు..

# ఘనంగా క్రీస్తు జన్మ దిన వేడుకలు

**ఏటూర్ నాగారం డిసెంబర్ 25 ప్రజా జ్యోతి ః**
క్రిస్మస్ సందరరేగా 2025 డిసెంబర్ 25న జరిగిన క్రీస్తు జన్మదిన సందరరేగా మంగపేట మండలం ఏటూర్ నాగారం ములుగు జిల్లాలో గవర్నమెంట్ తరపున క్రీస్తు జన్మదిన వేడుకలు జరిగించినటువంటి మంత్రివర్యులు ధనసరి సీతక్క మరియు క్రిస్టియన్ కమ్యూనిటీ సి సి ఓ సి ములుగు జిల్లా అధ్యక్షులు రెవరెండ్ పి. ఎల్లేశా ఇతర అధికారులు అదనపు కలెక్టర్ ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ గ్రంథాలయ చైర్మన్ రవి చందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి కృపా స్వీట్స్ అండ్ మిక్చర్ వ్యవస్థాపకులు జడ్సన్ అబ్రహం మరియు ములుగు జిల్లా పాస్టర్ దాదాపుగా 300 మంది పాస్టర్స్ 1500 మంది క్రీస్తు బిడ్డలు ములుగు జిల్లాలో ఏర్పాటు చేసిన సమావేశానికి క్రిస్మస్ సమావేశానికి హాజరై యొక్క గొప్ప ప్రపంచవ్యాప్తంగా జరిగిన క్రీస్తు జననము ఆచరించి సంబరాలను చేసుకున్నారు సీతక్క మాట్లాడుతూ క్రైస్తవ సమాజంలో అందరూ సమానంగా ఎంచుకునే లక్ష్యం క్రీస్తులో భావాలు ఉన్న అందరికీ ఉండాలని వారు మాట్లాడారు క్రైస్తవ సమాజానికి క్రైస్తవ చర్చిలకు 10 మండలాల్లో ఉన్నటువంటి చర్చిలకు అక్కడక్కడ 50 లక్షల ఫండ్ ఏర్పాటు చేశారు గవర్నమెంట్ మాట్లాడడం జరిగింది క్రైస్తవ సంఘ పెద్దలు రెవరెండ్ పి.ఎల్లేశ మాట్లాడుతూ కుడివచ్చిన క్రీస్తు క్రిస్మస్ కు విచ్చేసిన అధికారులకు మంత్రివర్యులకు క్రైస్తవ సమాజానికి ములుగు జిల్లా తరపున శుభాకాంక్షలు తెలియజేశారు క్యాలెండర్ కూడా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అటల్ బిహారీ వాజ్ పేయ్ జయంతి వేడుకలు

**-కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన మండల అధ్యక్షుడు దామెరుప్పుల చంద్రమౌళి(సి.ఎం)**

**సంగెం,డిసెంబర్25,(ప్రజాజ్యోతి):**
యువత వాజ్ పేయ్ అడుగు జాడల్లో నడవాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు డీ.చంద్రమౌళి అన్నారు.బుధవారం రోజున మండల కేంద్రంలో అటల్ బిహారీ వాజ్ పాయ్ జన్మదినం సందరరేగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బుట్టి కుమారస్వామి మండల ప్రధాన కార్యదర్శి గుండేటి పవన్ సాయి మండల ఉపాధ్యక్షులు ఇటుకాల కరుణాకర్ శక్తి కేంద్ర ఇంచార్జ్ భోగ కోటేశ్వర్ మాజీ అధ్యక్షులు నరహరి సమ్మిరెడ్డి రామచంద్రపురం సర్పంచ్ అభ్యర్థి అమరవాడి సౌజన్య బీజేవైఎం మాజీ మండల అధ్యక్షులు వేల్పుల అనిల్ యాదవ్ తిమ్మాపురం పోలింగ్ బూత్ అధ్యక్షులు రమణచారి గాంధీనగర్ పోలింగ్ బూత్ అధ్యక్షులు ననవాస రాంబాబు నర్సానగర్ అధ్యక్షులు రొట్టె రాంబాబు



సంగెం బీజేవైఎం నాయకులు నాలం చంద్రశేఖర్ శక్తి కేంద్ర ఇన్చార్జ్ పరికి స్వామి భూత అధ్యక్షులు దాసరి నరేష్ బిజెపి నాయకుడు బెజ్జంకి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ కేనాల్ కాలువా కబ్జా స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు



**పర్వతగిరి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి)ః**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో ఎస్సారె-స్పీ కబ్జాకు గతంలో గుర్తైందని మళ్ళీ అదే కాలువ లో వేసిన పైపులైన్ తోలగించి ప్రభుత్వానికి అధికారులను తప్పు పట్టిస్తున్నారని స్థానిక సర్పంచ్ తక్కలపల్లి శ్రీనివాస్ మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కు ఇటివల ఫిర్యాదు చేయగా నేటి సాయంత్రం స్థానిక సర్పంచ్ తో కలిసి అక్రమంగా తీసిన కెనాల్ సందర్శించిచారు.సూమారు రెండున్నర ఎకరాల భూమి ఐదు కోట్ల విలువైన ప్రభుత్వ భూమిగా సర్పంచ్ మరియు స్థానికులు తెలిపారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే ఉన్నతాధికారులకు చరవాణి ద్వారా సంప్రదించి పూర్తి నివేదిక అందించాలని ఆదేశించగా రెండు మూడు రోజుల్లో పూర్తి వివరాలు అందిస్తామని అన్నారు.గతంలో కూడా ప్రజావాణి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేయగా పట్టించు కోలేదని ఎమ్మెల్యే అధికారులు దృష్టికి తీసుకెళ్లారు.విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసారని ఫిర్యాదు చేస్తే ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు.త్వరలో జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ సమస్యను లేవనేత్తుతానని సియం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళతానని అన్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి,టిపిసిసి లిగల్ అద్వజర్ నిమ్మాని శేఖర్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, ఎస్సై ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ముదురకోల రమేష్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వడ్లకొండ రమేష్, నీలం శ్రీను, ముదురుకుల ప్రసాద్,ఆకారపు రాములు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సొంత ఊర్లోనే తప్పని యూరియా తిప్పలు

**అమీనాబాద్ గ్రామంలో రైతుల ఆందోళన**



**చెన్నారావుపేట డిసెంబర్ 25 ( ప్రజా జ్యోతి)ః**
వరంగల్ జిల్లా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సొంత గ్రామమైన అమీనాబాద్‌లో రైతులు యూరియా కోసం పడుతున్న పాట్లు వర?నాతీతంగా మారాయి. సాక్షాత్తు ఎమ్మెల్యే స్వగ్రామంలోనే ఎరువుల కోసం రైతులు గంటల తరబడి క్యూ లైన్లలో వేచి చూడాల్సి రావడంపై స్థానిక రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గురువారం అమీనాబాద్‌లో యూరియా కోసం రైతులు బారులు తీరారు. పొలం పనులు వదులుకుని ఎరువుల కోసం రోజంతా వేచి ఉండాల్సి వస్తోందని వారు వాపోయారు. ఎరువుల పంపిణీ కోసం ప్రభుత్వం కొత్తగా యాప్ తీసుకువచ్చినప్పటికీ, క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కారం కాలేదని రైతులు మండిపడుతున్నారు.సొంత ఊరి రైతుల కష్టాలే తీర్చలేని స్థితిలో ఎమ్మెల్యే ఉన్నారా అంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎరువుల సరఫరాలో పూర్తిగా విఫలమైందని, ఇది ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని రైతులు శాపనార్థాలు పెడుతున్నారు.మా దొంతి పెద్ద పదవిలో ఉన్నా మాకు తిప్పలు తప్పడం లేదు. షాపుల చుట్టూ తిరగలేక చస్తున్నాం. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి మా ఊరికి కావాల్సిన ఎరువులను సకాలంలో అందేలా చూడాలని,ఈ సమస్యపై ఉన్నతాధికారులు మరియు ఎమ్మెల్యే తక్షణమే స్పందించి, తగినంత యూరియా నిల్వలను అందుబాటులోకి తేవాలని అమీనాబాద్ రైతులు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకటయ్య



**ప్రజా జ్యోతి జఫర్ గడ్ 26.12.2026:** జఫర్ గడ్ మండలం రఘునాథపల్లి గ్రామ మందిరంలో పాస్టర్ బిక్రు కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొనడం జరిగింది, అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు టేకుమట్ల రాము కాంగ్రెస్ నాయకులు ఎడ్ల శంకర్ ఎడ్ల బిక్షపతి ఎడ్ల రవీందర్ ఎడ్ల చంటి చింతల కుమార్ పోలేపాక ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నాయక్ పార్టీ రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

**-లంబాడీ తండాలా పేరు నాయక్ తండాలుగా ప్రకటించాలి**

**-నాయక్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ధరవాత్ సాంబయ్య నాయక్**



**సంగెం,డిసెంబర్25(ప్రజాజ్యోతి):**నాయక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతాన కమిటీని బుధవారం రోజున నాయక్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ధరవాత్ సాంబయ్య నాయక్ ప్రకటించారు.ఉపాధ్యక్షులుగా ధరవాత్ శివకోటి,ధరవాత్ స్వప్న,సెక్రటరీలుగా ధరవాత్ కల్పన,బానోత్ సుధాకర్,తార్య,రాజేష్ నాయక్ ను ఏకగ్రీవంగా ప్రకటించడం జరిగింది.ఈ సందర్బంగా ధరవాత్ సాంబయ్య నాయక్ మాట్లాడుతూ..లంబాడి కులం ఒకటే కాని,అందులో యాభై రెండు జాతులు ఉన్నాయని తెలిపారు.మొన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఉప సర్పంచ్ ల ఫోరం రేగొండ మండల అధ్యక్షులుగా ఎల్దండి నరేష్





**ప్రజాజ్యోతి రేగొండ డిసెంబర్ 25:**ఉపసర్పంచ్ ల ఫోరం రేగొండ మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన ఎల్దండి నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండలం లోని బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర ప్రాంగణంలో 23 గ్రామ పంచాయితీల ఉప సర్పంచ్ లు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉపసర్పంచుల ఫోరం మండల కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. గౌరవ అధ్యక్షుడు గా చుక్క జనార్దన్, ఉపాధ్యక్షులు గా పెండెల శంకర్, ఆకుతోట తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా నీరటి రంజిత్, కార్యదర్శి గుర్రం రమేష్ , కోశాధికారిగా గడల చిన్న సాంబయ్య, కార్య వర్గ సభ్యులుగా గుర్రం రాంబాబు, రాజేష్, బండి వెంకటేష్, సకినాల రవీందర్ లను ఎన్నుకున్నారు. ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ఎల్దండీ నరేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఉపసర్పంచ్ ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.

## బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసన





**వెంకటాపురం,డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ లో హిందూల పై జరుగుతున్న దాడులకు నిరసనగా గురువారం మండల కేంద్రంలోని వేపచెట్టు సెంటర్ నుండి జగదాంబ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం అంబేద్కర్ సెంటర్లో బంగ్లాదేశ్,జీహాది,దిష్టిబొమ్మను ఊరేగించి దహనం చేశారు.ఈ సందర్భంగావిశ్వహిందూపరిషత్‌సభ్యులుమాట్లాడుతూ..హిందువులంతా ఏకమై అన్యాయాన్ని ఎదుర్కోవాలని,అన్ని వర్గాల ప్రజలు హిందువులపై జరుగుతున్న దృశ్చర్యలను తిప్పి కొట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సంయోచక్ ప్రవీణ్,యాలం సాయి,మద్దుకూరు సుబ్బారావు,రంజిత్,సునీల్,కూసంబోస్,రాజశేఖర్,మోదాలసంతోష్,తాలూరిలక్ష్మణరావు,మరియు విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

## దళిత వృద్ధురాలిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు స్వామి మాదిగ**



**వెంకటాపురం,డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిధి గృహం ఆవరణలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యాసం రమేష్ అధ్యక్షతన గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్రనాయకులు వావిలాల స్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ..వెంకటాపురం మండలం బోధపురం గ్రామ శివారులో సర్వేనెంబర్ 7/15,56/4 జెడ్ సెటిల్మెంట్ పట్టాలో గుద్దేటి ఎల్లయ్య మాదిగకు వారసత్వంగా 1960కి ముందు నుండి తెలంగాణ నిజాం ప్రభుత్వము మాదిగలకు ఇనాం ఇచ్చినటువంటి భూమిలో గత 70 సంవత్సరాల నుండి నివాసముఉంటున్నరు.గుద్దేటిలాలమ్మ,భర్తపెంటయ్య,కుమారుడు ఎల్లయ్య ఆ భూమిపై ఆధారపడి జీవిస్తున్నారు.భూమిలో చెత్తాచెదారం శుభ్రం చేస్తుండగా అదే గ్రామానికి చెందిన గుడిశాల సత్తయ్య,తండ్రి నరసయ్య,గుడిసశాల అనసూర్య,గుడిశాల కమల కుమారి,గుడిశాల రాజేష్ అనే వ్యక్తులు ఆ భూమికి సంబంధించిన నకిలీ పత్రాలతో వచ్చి భూమి మాదంటూ దళిత మహిళ గుద్దేటిలాలమ్మను 70 ఏళ్ల వృద్ధురాలు అని కూడా చూడకుండా కులం పేరుతో దూషిస్తూ విచక్షణ రహితంగా దాడి చేశారని అన్నారు.వృద్ధురాలి పై దాడి చేసిన వారిపై ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి వెంటనే రిమాండ్ కు పంపించాలని డిమాండ్ చేశారు.ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుద్దేటి సర్వేశ్వరరావు మాదిగ,ఎంఎస్పి జిల్లా నాయకులు యాసం మహేష్ మాదిగ,మండల సీనియర్ నాయకులు కోకిల మల్లికార్జున్ మాదిగ,ప్రధాన కార్యదర్శి చెన్నం రమేష్ మాదిగ,ఏటూరు నాగారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఏంపెల్లి జాషువా మాదిగ,సీనియర్ నాయకులు కనుకు ముత్తయ్య మాదిగ,గుద్దేటి ముసలయ్య మాదిగ,లంజపెల్లి నాగేశ్వరరావు మాదిగ,వేల్పుల ప్రసాద్ మాదిగ,గుద్దేటి ఎల్లయ్య మాదిగ,లంజపెల్లి నాగరాణి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండలో రైల్వే మెగా మెయింటనెన్స్ డిపో ఏర్పాటు చేయాలి

**ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ విజ్ఞప్తి**



**నెక్కొండ, డిసెంబర్ 25:** నెక్కొండ ప్రాంతంలో రైల్వే మెయింటనెన్స్ డిపో లేదా మెగా మెయింటనెన్స్ ట్రైన్ డిపో ఏర్పాటుకు చొరవ చూపాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి గటిక అజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఇండియన్ రైల్వేస్ పరిధిలో కాజిపేట్,మహబూబాబాద్ మధ్య మెగా రైల్వే మెయింటనెన్స్ డిపో ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసిందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం సుమారు రూ. 908 కోట్లు మంజూరు చేయనుండగా, రాష్ట్ర ప్రభుత్వం సుమారు 400 ఎకరాల భూమిని సేకరించి రైల్వే శాఖకు అప్పగించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ డిపో ఏర్పాటు వల్ల దాదాపు 5000 మందికి ప్రత్యక్ష ఉపాధి కలిగే అవకాశం ఉందన్నారు. ఈ మెగా డిపోను నెక్కొండ ప్రాంతంలో ఏర్పాటు చేస్తే, వేలాది మంది ఉద్యోగులు అక్కడ నివాసం ఏర్పరుచుకుంటారని, ఫలితంగా విద్యా సంస్థలు, రవాణా సదుపాయాలు, కార్పొరేట్ ఆసుపత్రులు, వాణిజ్య రంగం మరియు మౌలిక వసతులు వేగంగా అభివృద్ధి చెందుతాయని వెల్లడించారు. దీని ద్వారా నెక్కొండ ప్రాంతం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని గట్టి నమ్మకం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు సాధ్యమైతే, అది ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి రాజకీయ జీవితంలో ఒక చరిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, అలాగే ఎంపీ బలరాం నాయక్ సహకారంతో ఈ ప్రాజెక్టును నెక్కొండకు తీసుకురావాలని కోరారు. ప్రత్యేకంగా నెక్కొండ లావుడియా వాగ్య నాయక్ తండ మధ్య లేదా నెక్కొండ ఇంటికన్నె మధ్య ప్రాంతంలో ఈ మెగా డిపో ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు రైల్వే శాఖ సర్వే పనులు ప్రారంభించకపోవడంతో, ఇదే సరైన సమయమని, ఎమ్మెల్యే చొరవ తీసుకుంటే ఈ ప్రాజెక్టు తప్పక సాధ్యమవుతుందని గటిక అజయ్ కుమార్ విశ్వాసం వ్యక్తం చేశారు. నెక్కొండ ప్రజల ఆకాంక్షలను పరిగణలోకి తీసుకుని ఈ విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించాలని ఆయన కోరారు.

# దేశంలో అసమానతలకు కారణం మనుస్మృతే

**- మనువాదం ఆశాస్త్రీయమైనది - రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి**

**- కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్**



**వెంకటాపురం,డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):** ప్రపంచంలో ఎక్కడా లేనంతగా భారత దేశంలో సామాజిక అసమానతలను సృష్టించి,వివక్షతలకు కారణమైనది మనుధర్మ శాస్త్రమేనని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రత్నం.ప్రవీణ్ తెలియజేస్తూఆశాస్త్రీయమైనమనుస్మృతిపైమండిపడ్డారు.గురువారం వెంకటాపురం మండల కేంద్రంలో కులవివక్షత వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీస్)జిల్లా ఉపాధ్యక్షులు కొగిల మాణిక్యం అధ్యక్షతన అంబేద్కర్ సెంటర్ లో ఆశాస్త్రీయమైన మనుధర్మ శాస్త్రాన్ని నిషేధించాలని,మనుస్మృతి ప్రతులను దగ్ధం చెయడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ..ఈ దేశ బహుజన సామాజిక వాదులంతా మనువాదాన్ని ఈ దేశ మట్టిలోనే పాతరేయాలని పిలుపునిస్తూ 1927 డిసెంబర్ 25న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనుధర్మ శాస్త్రానికి సంబంధించిన ప్రతులనుదగ్ధం చేయడం జరిగింది.అసంబద్ధమైన,అనాగరికమైన ఆలోచనల ద్వారా వేల సంవత్సరాలుగా మనుషుల మధ్య సామాజిక అంతరాలు సృష్టించింది మనుస్మృతేనని వారన్నారు.భారతదేశంలో మెజార్టీ ప్రజలకు సహజ సిద్ధమైన ప్రకృతి వనరులను దూరం చేయడానికి దుర్మార్గమైన కర్మ సిద్దాంతాన్ని నమ్మించడానికి ప్రపంచంలో మరెక్కడలేని విధంగా ఈ దుర్మార్గపు సిద్ధాంతం మన దేశంలో బ్రాహ్మణీయ మనువాద శక్తులు అమలు చేస్తున్నాయన్నారు.దాని దుష్ఫలితాలు నేటికి అనేకఅసమానతలకుమూలాలుగాకొనసాగుతున్నాయని,చదువు,భూమి ఆభరణాలు,ఆయుధాలు,అధికారాలు అన్ని కొద్దీ మంది చేతుల్లో ఉంచుతుంది మనుస్మృతే అన్నారు.మెజార్టీ ప్రజలు నిషేదించిన మనుస్మృతి భావాలను తుదముట్టించకపోతే ఈ దేశ ప్రజలు వేల ఏండ్లుగా అనుభవిస్తున్న అన్ని రకాల వివక్షతలు అసమానతలు దోపిడీ వంశపారంపర్యంగా కొనసాగి కొందరు కోటీశ్వర్లుగా,కోట్లాది మంది బికార్లుగా శాశ్వతంగా నిలబడే ప్రమాదం ఉందన్నారు.మనుధర్మశాస్త్రం భారతీయ సమాజాన్ని గతంలోను,ఇప్పుడు విస్తృతంగాఅంతిమంగా మనుస్మృతి దోపిడి వర్గాలకు సైద్దాంతిక పునాదిగా నిలిసిందన్నారు.కాలక్రమంలో రూపాలలో తేడా వుండవచ్చు కాని సారంలో తేడా,లేదా బ్రాహ్మణ ఆధిపత్యాన్ని కాపాడటానికి దోపిడివ్యవస్థ రక్షణకై పుట్టిందే మనువాదం అన్నారు.1950లో ప్రస్తుతమున్న రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు.ఈ రాజ్యాంగానికి మనువాద మూలాలపై దాడి చేసే శక్తి వుందన్నారు.దీని ద్వారా ప్రజాస్వామ్య చట్టాలు అమలుకు వచ్చాయి.సామాజిక వర్గాలు కొన్ని ప్రయోజనాలుపొందాయి.ఈమాత్రం వెసులుబాటును కూడా అగ్రకుల సంపన్న వర్గాల ప్రతినిధిగా వ్యవహరిస్తున్న బిజెపి,ఆర్ఎస్ఎస్,సంఘపరివారమర్ శక్తులు భరించలేక పోతున్నాయన్నారు.ఏది ఏమైనా మళ్లి మనుధర్మాన్ని ప్రతిష్టించాలని మనువాద పాలకులు చూస్తున్నారు.మనకెందుకు అంబెద్కర్ రాజ్యాంగం మనకున్నది మనుధర్మంని అనంతకుమార్ హెగ్డే(బిజెపి ప్రముఖ నాయకులు మాజీ కేంద్ర మంత్రి)అనడం(13-8-2019)గమనార్హం అన్నారు.జొన్నవిత్తుల రామలింగ శాస్త్రి,చినజియార్ స్వామి నిస్సిగ్గుగా,అనాగరిక పద్దతిలో బూజుపట్టిన,సనాతన మనుధర్మాన్ని,కుల వ్యవస్థను బహిరంగంగా సమర్థించడం చూస్తున్నామన్నారు.గోవాల్కర్ నుండి నేటి మోహన్ భగవత్ దాకా శ్యాంప్రసాద్ ముఖర్జీ నుండి నేటి మోడి వరకు ఎవరు ఎప్పుడు ఎక్కడ మాట్లాడినా మనుధర్మం అంటూ మాట్లాడుతున్నారన్నారు.మ న ధర్మం అంటే మనుధర్మమే అనడమంటే ఇంతకంటే అనాగరికమైన చర్య మరొకటి ఉండదన్నారు.1950 జనవరి 26 నుండి రాజ్యాంగం అమలులోకి రావడంతోనే చట్టం ముందు అందరూ సమానులే అనే భావం.రాజ్యాంగానికి మౌలిక పునాదులుగా ఉన్న ప్రజాస్వామ్యం,లౌకిక తత్వం,ఫెడరలిజం,సామాజిక న్యాయం వంటి వాటిని పెకిలిస్తుందన్నారు.తిరిగి మధ్యయుగాల కాలం నాటి మనుస్మృతిని ఈ దేశ రాజ్యాంగంగా ప్రవేశ పెట్ట జూస్తుందన్నారు.దీనివల్ల దేశం ఏమి సాధిస్తుంది మత వైషమ్యాలు పెరగడం,కులఘర్షణలు పెరగడం తప్ప సాటి మనిషిని పశువు కంటే నీచంగా చూడడం మినహా మరేమీ సాధించలేముఅన్నారు.రాజ్యాంగ రక్షణ ద్వారా దేశాన్ని కులం,మతం,ప్రాంతం,బాషా,లింగ బేధం లేకుండా ఐక్యంగా ఉంచగలం అన్నారు.కానీ ఆర్ఎస్ఎస్ వధలబోయే మనుస్మృతి రాజ్యాంగం దేశాన్ని విచ్ఛిన్నం చేస్తుంధన్నారు.ప్రజల ఐక్యతను దెబ్బతీస్తుంధన్నారు.మతోన్మాద మారణహోమాలు సృష్టిస్తున్నాయన్నారు.కాబట్టి బహుజన లోకమంతా జాగ్రత్తగా నిలబడాలన్నారు.మనుస్మృతినిమట్టిలోపాతరేయాలన్నారు.రాజ్యాం గాన్ని రక్షించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుగ్గిళ్ల దేవయ్య,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి యల్ రవి,గిరిజనసంఘంజిల్లా ఉపాధ్యక్షులు బచ్చల కృష్ణబాబు,కేవీపీస్ మండల నాయకులు వాయిలాల సంజీవ,కోకిల చిరంజీవి,బంటు సందీప్,ఇల్లందుల సంజీవ,కోకిల పండు,కోకిల రాజు,బంటు విజయకుమార్,చిప్పనపల్లి జంపన్న,నలందాసరి పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు..



# ఇళ్ల స్థలాల కోసం ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,డిసెంబర్ 25:** పట్టాలిచ్చి ఇళ్ల స్థలాలు కేటాయిచకుండ కాలయాపన చేస్తున్న అధికారులు,ప్రజా ప్రతినిధుల తీరును నిరసిస్తూ ఇళ్ల స్థలాల సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తున్నట్టు జయశంకర్ జిల్లా కేంద్రం లో రిలే దీక్షకు దిగిన జర్నలిస్టులు వెల్లడించారు..రెండు మూడు రోజుల్లో స్థలాలు కేటాయించక పోతే ఆమరణ దీక్షకు సిద్ధం అంటూ హెచ్చరించారు..ఇళ్ల స్థలాల కోసం జయశంకర్ జిల్లా కేంద్రం లో జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరహార దీక్షలు 31 వ రోజుకుచేరుకున్నాయి. అయితే స్థలాల కేటాయింపులో కాలయాపన జరుగుతు0దనీ అదే విధంగా అధికారులు నాయకుల నుంచి సరైన స్పందన రాకపోవడం తో ఇళ్ల స్థలాల కోసం ఉద్యమ కార్యచరణ ను మరింత ఉదృతం చేస్తున్నట్లు తెలిపారు.. రెండు మూడు రోజుల్లో ఇళ్ల స్థలాల పై అధికారులు ప్రజా ప్రతినిధుల నుండి సరైన స్పందన రాకపోతే ఎమ్మేల్యే క్యాంప్ కార్యాలయాన్ని..కలెక్టరేట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు.అప్పటికి దిగి రాకపోతే ఆమరణ దీక్షలకు సిద్ధం అని వెల్లడించారు.ఈ కార్యక్రమం లో 37 మంది జర్నలిస్టులు పాల్గొన్నారు

# కబడ్డీ మహిళా జట్టుకు దుస్తులు పంపిణీ చేసిన నాగెల్లి రవీందర్



**సంగెం,డిసెంబర్25(ప్రజాజ్యోతి):** కరీంనగర్ లో 25 26 27 28 తేదీలలో 72వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ బాలూరు బాలుకలు కబడ్డీ ఆటలాపోటీలు అంబేద్కర్ స్టేడియం యందు జరిగే కబడ్డీ మహిళా జట్టుకు వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైసింగ్ సెక్రటరీ నాగేల్లి రవీందర్ బుధవారం రోజున దుస్తులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరాంరెడ్డి రాంరెడ్డి,తెలంగాణ స్టేట్ కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మహమ్మద్ అబ్దుల్లాఖాన్,జాయింట్ సెక్రటరీ మల్లికార్జున్,సంగెం జోన్ అధ్యక్షులు మెట్టుపల్లి ఎలియా,జాయింట్ సెక్రటరీ అక్రమాన్ శ్రీకాంత్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ



**పర్వతగిరి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండలంలోని సోమారం గ్రామంలో పశువుల వైద్యాధికారి డాక్టర్ రాజు ఆధ్వర్యంలో గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగ స్థానిక సర్పంచ్ ఎర్రుల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్రులు భైరబోయిన లక్ష్మణ్, తాటికాయల ఉపేందర్, కుమార్, వార్డ్ మెంబర్స్ సర్ధార్, రాపాక రమేష్, డెక్క రేణుక, రైతులు చిన్నాల నవీన్, షఫీక్, రాపాక ప్రభాకర్, డెక్క రవి,మైనారిటీ మండల నాయకులు యాకుబ్ పాషా, బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ రాపాక మధు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం

**పర్వతగిరి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):** అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన డిసిసిబి మాజీ డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామంలో రామలింగేశ్వర ఆలయంలో అయ్యప్ప స్వాములకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అయ్యప్ప కు పూజలు చేసి అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి గుడి అసంపూర్తిగా ఉన్నందున తన వంతు సహాయంగా గుడి నిర్మాణానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు బాల్యకాంతయ్య, సముద్రాల వెంకటేశ్వర్లు, గొల్లపల్లి మహేందర్, దినేష్,ఆకుల కుమారస్వామి, సుమారు 50 మంది అయ్యప్ప స్వాములు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నూతన వదువరులను ఆశిర్వదించిన సర్పంచ్

### గారె సహెంద్ర భిక్షపతి

**రాయపర్తి డిసెంబర్ 25 ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రము లోని మైనారిటీ నాయకులు మహ్మద్ షకీల్ కోడలు షాహీన్ అఫ్రోజ్ ల వివాహం దమ్మన్నపేట లో గురువారం జరపగ వివాహ వేడుకలో పాల్గొని నూతన వదువరులను ఆశిర్వదించిన రాయపర్తి గ్రామ సర్పంచ్ గారె సహెంద్ర భిక్షపతి వార్డు సభ్యులు కుంట రాంబాబు.ఈ కార్యక్రమంలోపిఎసిఎస్ మాజీ డైరెక్టర్ కుంట రమేష్ యాదవ్మైనారిటీ మండల అధ్యక్షులు అఫ్రోజ్ ,మాజి ఉపసర్పంచ్ మహమూద్ ,మహ్మద్ బషీర్ చేగొండ ప్రశాంత్ ,గారె శ్రీనివాస్లి తదితరులు పాల్గొన్నారు.



## కాడబోయిన కేతమ్మ పార్థివ దేహాన్ని సందర్శించిన

### మంచాల ఎల్లయ్య

### నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన

### స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య

**ప్రజా జ్యోతి జఫర్ గడ్ 25.12.2025ః**
మాజీ ఉప ముఖ్యమంత్రి శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆదేశాల మేరకు గురువారం జఫర్గడ్ మండలం కోనాయిచలం గ్రామం లో కాడబోయిన కేతమ్మ మరణించినందున కాడబోయిన కేతమ్మ పార్థివ దేహాన్ని స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు

వారి తో పాటు సర్పంచ్ చందా రమ-రమేష్ మాజీ సర్పంచ్ కాడబోయిన తిరుపతి జోగు సుధాకర్ మండల యువజన నాయకులు మామిడాల మధు బాబు అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిదులు , ముఖ్య నాయకులు మరియు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధి పథకానికి మహాత్మ గాంధీ పేరును తొలగింపును వెనక్కి తీసుకోవాలి

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడి రాజిరెడ్డి.

**వర్ధన్నపేట డిసెంబర్ 25, (ప్రజా జ్యోతి):** జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించే చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట బ్లాక్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని 2005 వ సంవత్సరంలో యూపీఏ ప్రభుత్వంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు పేద ప్రజల కోసం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. 25 సంవత్సరాల నుండి దేశవ్యాప్తంగా అన్ని గ్రామాలలో 100 రోజుల కరువు పనిని ఇప్పుడున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం కుట్ర పొంది మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి విబి జి రామ్ జీ పథకాన్ని పార్లమెంటులో చట్టాన్ని తీసుకువచ్చి బిల్లు ఆమోదించడం జరిగిందని. గత 25 సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం 90% నిధులతో గ్రామీణ వ్యవసాయ కూలీలకు ఎంతో గాను ఉపయోగపడే ఉపాధిని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. ఈ చట్టంలో 60% నిధుల కేంద్రం 40% నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని కొత్త చట్టాన్ని తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి భారం వేస్తుందని తెలిపారు. వెంటనే పాత పథకాన్ని అమలులోకి తీసుకురావాలని కొత్తగా తీసుకువచ్చిన వీబి జి రామ్ జి పథకాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీని చంపిన నాతురం గాడ్సే ముద్దు పేరు రామ్ జీ అని జాతీయ ఉపాధి పథకానికి గాడ్సే పేరును పెట్టడం చాలా సిగ్గుచేటని, భారతదేశానికి చీకటి రోజు అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పేదల కోసం ఏ ఒక్క కొత్త పథకాన్ని ప్రారంభించకపోగా ఉన్న పథకాలకు పేర్లు మార్చి ఏదో సాధించామని గొప్పలు చెప్పుకోవడం సబబు కాదు అని అన్నారు. పాత చట్టాన్ని అమలు తీసుకొచ్చేంత వరకు ఇండియా కూటమి పార్టీలు దేశవ్యాప్తంగా ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



## వనవాసి కళ్యాణ పరిషత్ వనయోగిమాన్యశ్రీ బాల దేశ్ పాండే



**ఏటూర్ నాగారం డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :**
బాలసాహెబ్ దేశ పాండే జి గారి జయంతి సందర్భంగా డిసెంబర్ 26 న ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా ఉన్న వనవాసి బంధువులు ఆవిర్భావం జరుపుకుంటారు. దేశం కీ స్వాతంత్ర్యం వచ్చిన కూడా కొన్ని గిరిజన ప్రాంతాల్లో దుష్పరిణామాలు ప్రాల దొరడానికి పెద్దలు పూజ్యులు దేశ పాండే గారు వనవాస సంస్థ ఏర్పాటు చేశారు వనవాసి ప్రజల అస్థిత్వం, సర్వతోముఖ వికాసం కోసం వారి సామాజిక ఆర్థిక, పరిస్థితులు మెరుగు పరచడం కోరకు దేశం లో ఉన్న అన్ని వర్గాల పౌరులు పొందుతున్న హక్కులు వనవాసి ప్రజలు కూడా చేరాలి అని చతిస్గడ్ లోని జేష్పూర్ లో ఆశ్రమఏర్పాటు చేశారు .నాటి నుండి దేశం లో ఉన్న గిరిజన చట్టపరమైన, వికాస పరమైన, ఉపాధి, విద్యారంగ సమస్యలు, సవాళ్లను స్వీకరిస్తూ వనవాసుల కు పరిపూర్ణ సహకారం కళ్యాణ ఆశ్రమం అందిస్తుంది.దేశం లో 438 జిల్లాలో సంస్కార కేంద్రాలు, గ్రామ సమితి లు, విద్యార్థి నిలయాలు, విద్య కేంద్రాలు, స్కిల్ డెవలప్మెంట్, చికిత్స కేంద్రాలు, క్రీడా కేంద్రాలు, సత్సంగ కేంద్రాలు, సంచార వైద్య శాలలు, 14 రకాల ప్రకలపాలు వనవాసి 187 283 క్షేత్రాలలో పని చేస్తున్నవి.వనవాసి కళ్యాణ పరిషత్ ద్వారా వనవాసి సమాజం లో మార్పు వచ్చింది ఈ మహాయజ్ఞం లో భాగస్వాములుగా ఉండి ఈ సంస్థ ను వటవృక్షం మార్చిన మహానుభావులకు నీవాళ్ళు అర్పిస్తూ ఈ యజ్ఞం నీ కళ్యాణ ఆశ్రమం కొనసాగిస్తుంది .డిసెంబర్ 26 మన సంస్థ యొక్క ఆవిర్భవం. గిరిజన విద్యార్థి అభివృద్ధితో పాటు చైతన్యం నింపడం కొరకు 1952లో వనవాసి కళ్యాణ ఆశ్రమంలో ఏర్పాటు చేయడం జరిగింది. వివేకానందుల వారి స్ఫూర్తితో వనవాసం నెలకొల్పారు. గిరిజన ప్రాంతాలలో ప్రజలకు సేవ, భక్తి ముక్తి మార్గాలు చూపించారు. వనవాసి అభివృద్ధి దేశ ప్రథమ కర్తవ్యం అని నమ్మిన సిద్ధాంతి. ఆవిర్భావం పురసకేంచుకొని ఆశ్రమం గిరిజన ప్రజల దేశంలోని గొప్ప సంస్కృతి సంప్రదాయం కలిగి ఉన్నారు. వారి సంస్కృతిని వారే రక్షణ చేసుకునేలా వారిని ఆశ్రమాల ద్వారా తయారు చేయడంలో ఆశ్రమాలను దేశవ్యాప్తంగా నెలకొల్పారు. గిరిజనులుగా ఈ దేశంలో పుట్టడం వారి వారసత్వం సంస్కృతి వేల్పుల పండుగలు గర్వకారణం అన్నారు అందుకే వనవాసి కళ్యాణ పరిషత్ ఆశ్రమాలను నెలకొల్పడంలో చాలా క్రియాశీలకంగా పని చేశారు. ఆయన జీవితం వనవాశీల రక్షణ, మిషనరీల ప్రభావాన్ని ఎదిరించడం, విద్యా కార్యక్రమాలకు అంకితమైంది. ఆశ్రమం దేశవ్యాప్తంగా విస్తరించి లక్షలాది మొక్కలు నాటినట్లు కొనసాగుతోంది అయిన దూరదృష్టి నైతికత ఆదివాసులలో చైతన్యానికి ప్రేరణగా నిలుస్తుంది ఇతర.ఇతర సందర్భాలలో బాలసాహెబ్ పాండే అనే పేరుతో రాజకీయ కార్యకర్త కూడా ప్రస్తావించబడ్డాడు. కానీ ప్రధానంగా వనవాసి కల్యాణంతో ముడిపడి ఉన్నాడు.ఆర్ఎస్ఎస్ నాయకుడు గురూజీ ప్రోత్సాహంతో ఆదివాసుల శిక్షణ విద్య సామాజిక ఉన్నతికి పనిచేశారు. స్వతంత్ర సమరయోధుడు మరియు రామకృష్ణ మిషన్ తో ముడిపడి ఉన్న ఆయన ప్రభుత్వ రేషన్ డిపార్ట్మెంట్ లో అవినీతిని చూసి రాజీనామా చేసి వనవాసుల అభ్యుదయానికి అంకితమయ్యారు. 1995 ఏప్రిల్ 21న తుదిశ్వాస విడిచారు.అభివృధి వనవాసుల వికాసం కోసం తమ జీవితాలను అంకితం చేసిన మహా పురుషులకు వినమ్రత శ్రద్ధాంజలి. ఘటించారు.

## ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి జన్మదిన వేడుకలు

### చౌదర్పల్లి సతీష్ ను సన్మానించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే వి ఎల్ ఎన్ రెడ్డి

**లింగాల గణపురం, డిసెంబర్, 25 (ప్రజా జ్యోతి):**
మాజీ ప్రధాని అటల్బిహారీ వాజ్పేయి జన్మదినాన్ని బుధవారం పట్టణంలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే వి ఎల్ ఎల్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన వాజ్పేయి ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయుడని కొనియాడారు. దేశాభివృద్ధి కోసం ఎంతో పాటుపడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో జిల్లాలో ఎంపీ, ఎమ్మెల్యే పదవులను బీజేపీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో మొదలుపెట్టామని ఇటీవల గెలుపొందిన నాయకులకు శాలువా కప్పి సన్మానించారు దేశ




అభివృద్ధి దేంగా బిజెపి నాయకులు కార్యకర్తలు పనిచేస్తారని అన్నారు కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అధికారులను కలిసిన శ్రీనగర్ గ్రామ ప్రజాప్రతినిధులు

**పర్వతగిరి డిసెంబర్ 25, ప్రజా జ్యోతి.**
వరంగల్ జిల్లా, మామునూరు ఏసిపీ వెంకటేష్, పర్వతగిరి సీఐ బి. రాజగోపాల్ , ఎస్సై ప్రవీణ్ లను శ్రీనగర్ గ్రామానికి చెందిన ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శ్రీనగర్ గ్రామ సర్పంచ్ ఎర్రమనేని హైమ ప్రసాద్ రావు, ఉప సర్పంచ్ కూసు వెంకటేశ్వర్లు, వార్డు సభ్యుడు తుమ్మాటి శ్రీనివాస్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గరికపాటి రామారావు, మాజీ సర్పంచ్ రావూరి అప్పారావు, కొత్తపెల్లి రాంబాబు, కొట్టాల మోహన్ రావు, వెంకట్రావు, రమేష్ లు అధికారులను శాలువాలతో సన్మానించారు.అలాగే క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా నాయకులు




అభినందించారు.ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో సాఫీగా జరిగింది.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో దివ్యపడిపూజ

**వైభవంగా అభిషేకాలు,వేలాదిగా పాల్గొన్న భక్తులు**





**నర్సంపేట డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):**
నర్సంపేట పట్టణంలోని శ్రీధర్మశాస్తా అయ్యప్పస్వామి దేవాలయంలో దుగ్గొండి మండలం చలపర్తి గ్రామానికి చెందిన ఇరుకుల్ల రజిత శ్రీనివాస్ దంపతుల కుమారుడు అమెరికాలో ఉంటున్న ఇరుకుల్ల దయాకర్ పుట్టిన రోజు సందర్భంగా దాతలు ఇరుకుల్ల మహాలక్ష్మి శంకరయ్య, ఇరుకుల్ల రజిత శ్రీనివాస్, సాయితేజ, స్వాతి కుటుంబ సభ్యులు అయ్యప్పస్వామి పడిపూజను కన్నుల పండుగగా జరిపించారు.శ్రీ ధర్మశాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో 25 వ సిల్వర్ జూబ్లీ మండల పూజలు ప్రారంభమైన నేపథ్యంలో గురువారం అయ్యప్పస్వామి మహాదివ్య పడిపూజ వైభవంగా జరిగింది. నర్సంపేట శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా,అధ్యక్షుడు సైపా సురేష్,ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి,కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా సమక్షంలో దేవాలయ ప్రధాన అర్చకులు పడిపూజను నిర్వహించారు. అయ్యప్ప స్వామి భజనలు శరణుఘోషతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది.ఉదయం గర్భగుడిలో సుప్రభాతంతో మొదలై గణపతిహోమం కార్యక్రమం,ప్రత్యేక పూజలు చేపట్టారు.అనంతరం అయ్యప్పస్వామికి అష్టాభిషేకాలు కళాశాభిషేకాలు చేయగా భక్తులు ఎంతగానో తరించిపోయారు.అయ్యప్ప స్వామిపైన వివిధ రకాల పుష్పాలతో పుష్పాభిషేకం నిర్వహించారు. అనంతరం దేవాలయం పదునెట్టాంబడిపై కర్పూరలో వెలిగించగా జ్యోతిరూపంలో కనిపించగా భక్తులు ఎంతగానో మైమరిచిపోయారు.అన్నదాతలుగా శ్రీ ధర్మశాస్తా అయ్యప్ప స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు అచల్ దేవేష్ మిశ్రా,కేతిడి భవాని అశోక్ రెడ్డి, ఎర్ర ఊర్మిళ జగన్మోహన్ రెడ్డి, ఓం సాయి రియల్ ఎస్టేట్, ఒడిసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, పబ్బ దీప్తి సదాశివుడు,వరంగల్ పట్టణ తమన్నా ఎంటర్ ప్రైజెస్, గుర్రం వినీత్ తల్లి నాగమణి తల్లిదండ్రులు పటూరి సోమయ్య సరోజినీ జ్ఞాపకార్థం కుమారుడు అశోక్ అరుంధతి అన్నదాతలుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు నాగరాజు, సంజీవరావు, అంకుస్ గౌడ్, రాయ సాబ్ యాదగిరి, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు బోధనలు సమాజానికి మేలు చేసే మార్గదర్శక సూత్రాలు

**- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**నర్సంపేట డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి ):**
నర్సంపేట యేసుక్రీస్తు బోధనలు సమాజానికి మేలు చేసే మార్గదర్శక సూత్రాలని,అవి ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన విలువలను బోధిస్తాయని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. చెన్నారావు పేట మండలం తిమ్మరాయిని పాడు,జోజిపేట నారాయణ తండా,చర్చి లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రేమ,క్షమ,సేవ, త్యాగం వంటి యేసుక్రీస్తు బోధనలు సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.కుల,మత, వర్గ భేదాలు లేకుండా అందరూ మానవత్వాన్నిముందుకుతీసుకెళ్లాలనిఆయనపిలుపునిచ్చారు.క్రిస్మస్ పండుగ మానవాళికి ఆశ, ఆనందం,పరస్పర గౌరవం అనే సందేశాన్ని అందిస్తుందని అన్నారు.అంతకుముందు చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే పాల్గొని,ప్రజల సుఖసంతోషాలు,రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.అనంతరం క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. పాస్టర్లు యేసుక్రీస్తు జన్మ మహత్యాన్ని,ఆయన బోధనల ప్రాముఖ్యతను వివరించారు. ఈ



కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ ఫోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, నరేందర్,చెన్నారావుపేట మండల అధ్యక్షుడు సిద్ధన రమేష్,నర్సంపేటమండల అధ్యక్షులు కత్తి కిరణ్,వీరారెడ్డి,మొగిలి వెంకట్రెడ్డి,బండి హరీష్, మంద యాకయ్య,శీను,ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లోకానికి వెలుగులు నింపడానికి యేసు వచ్చాడు

**- పాస్టర్ సురేష్**

**మహాముత్తారం,డిసెంబర్ 25. ప్రజాజ్యోతి:**
ప్రపంచ మానవాళిని ప్రేమించి వాళ్ళ జీవితంలో వెలుగులు నింపడానికి యేసు క్రీస్తు లోకానికి వచ్చాడని పాస్టర్ సురేష్ అన్నారు.గురువారం గారేపల్లిలోని రివైవ్ చర్చి నందు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ పంతకని సడవలి హాజరై క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ఒక్కరూ యేసు ప్రభు చూపిన ప్రేమ శాంతి మార్గంలో నడవాలని సూచించారు.సర్వ మానవాళి



పాపాలు తీసివేయ్యానికి యేసు ప్రభు వచ్చాడని అన్నారు.క్రైస్తవ పెద్దలు నాయకుల కోసం ప్రజల కోసం దేశం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం కేక్ కట్ చేసి ఒకరికి ఒక్కరూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియంజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు వెంకటస్వామి అనిల్ ఎల్లన్న రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి

**నర్సంపేట డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):**నర్సంపేట క్రిస్మస్ పండుగ సందర్భంగా నర్సంపేట కాంగ్రెస్ పార్టీ విద్యార్థి సంఘం అధ్యక్షులు కటారి ఉత్తమ్ కుమార్ ఇంట్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి



పాల్గొని కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉత్తంకుమార్ తల్లిదండ్రులతో పాటు వారి కుటుంబ సభ్యులంతా శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య శ్రీనివాస్ ,నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ బొబ్బాల రమణారెడ్డి, వాణిజ సెల్ అధ్యక్షులు గంధం నరేందర్ గుప్తా, నర్సంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి కిరణ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దండం రతన్ కుమార్ పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి మురళి పట్టణ కార్యదర్శి రమేష్ గౌడ్ పట్టణ కమిటీ సభ్యులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో బిలీవర్స్ ఈస్టర్న్ చర్చ్ లో క్రిస్మస్ వేడుకలు



రెవ. ఫాదర్. బి. జోసెఫ్ గారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ స్వప్న సంతోష్ ఉప సర్పంచ్ చిప్ప శ్రీను మిగితా వార్డ్ మెంబర్లు మరియు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కందికట్ల యాకయ్య గారు, దేవాదాయ శాఖ చైర్మన్ అంబటి కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కందికట్ల విజయ మాదిగ మరియు సంఘపెద్దలు యవనస్థులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మన్న చర్చిలో రేకుల షెడ్డును ప్రారంభించిన ఎస్ఆర్ఆర్ శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి డిసెంబర్ 25 ప్రజా జ్యోతి:**
విశ్వమానవాళికి ప్రేమ, కరుణ పంచిన క్రీస్తు పుట్టినరోజు సందర్భంగా క్రిస్టియన్ సోదరులు గౌరవంగా జరుపుకొనే పండుగ క్రిస్మస్ పండుగ వేడుకలలో ముఖ్య అతిధిగా పాల్గొని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన రేకుల షెడ్డును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్ రెడ్డి. క్రైస్తవ సహోదరులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# భారతరత్న అటల్ బిహార్ వాజ్పేయిని యువత ఆదర్శంగా తీసుకోవాలి

**చిట్యాల( ప్రజా జ్యోతి ) డిసెంబర్ 25:**
మండల కేంద్రంలో అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో భారతరత్న అటల్ బిహార్ వాజ్పేయి 101వ జయంతి ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతరత్న అటల్ బిహార్ వాజ్పేయి జీవితం యువతకు మార్గదర్శకమని, దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. రాజకీయాల్లో విలువలు, నిజాయితీ, ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిన మహానేత వాజ్పేయి అని పేర్కొన్నారు. దేశ సమగ్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన వాజ్పేయి ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని కోరారు. చదువుదేశభక్తి, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు



చెక్క నర్సయ్య మందల మొగిలి గజనాల రవీందర్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు తీగల జగ్గయ్య గుండసురేష్ అశోక్ చారి రాయిని శ్రీనివాస్ రాజేందర్ ఐలయ్య మహేష్ వార్డు సభ్యులు మైదం శ్రావ్య ,శ్రీకాంత్,వేల్పుల లక్ష్మీ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న అటల్ బీహార్ వాజ్పేయి 101వ జయంతి వేడుకలు



**నర్సంపేట డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):**
నర్సంపేట భారత మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయి జన్మదినాన్ని పురస్కరించుకొని నర్సంపేట నియోజకవర్గ కార్యాలయం లో వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించిన నర్సంపేట పట్టణ, అధ్యక్షులు గూడూరు సందీప్,రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.... భారతదేశ మాజీ ప్రధాని, మన దేశ పౌరుషాన్ని , పరాక్రమాన్ని పోరాట ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసిన ధీరోధాత్తుడు...పోక్రాన్ అణుపరీక్షతో అగ్రదేశాల వెన్నులో వణుకు పుట్టించిన దురంధరుడు. సుపరిపాలనకు నిలువెత్తు రూపం మన భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి 101 వ జయంతి సందర్భంగా ఆ మహానీయునీకీ ఘన నివాళులు అర్పిస్తూ. అటల్ బిహారీ వాజ్పేయి కేవలం భారతదేశ మాజీ ప్రధాని మాత్రమే కాకుండా, భారత రాజకీయాలకు మార్గదర్శకుడైన యుగపురుషుడని అన్నారు. దేశ సమగ్రత, జాతీయ ఐక్యత, సుశాసనమే లక్ష్యంగా పనిచేసిన ఆయన నాయకత్వంలో భారత్ అంతర్జాతీయంగా గౌరవం పొందిందని పేర్కొన్నారు. "భారత్ ఏ భూభాగపు ముక్క కాదు, జీవంతమైన మహాసభ్యత" అనే అటల్ జీ భావజాలం నేటి తరాలకు దిక్సూచి అని తెలిపారు. పార్టీ రాజకీయాలకు అతీతంగా ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించిన అటల్ జీ ఆశయాలు, విలువలు యువత ఆచరించాల్సిన ఆదర్శమని, ఆయన చూపిన బాటలోనే దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు బిజెపి నిరంతరం కృషి చేస్తుందని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, సినీయర్ నాయకులు కూనమళ్ళ పృద్విరాజ్, ,కుంభం కోమల్ రెడ్డిశీలం సత్యనారాయణ, మాల్యాల సాంబమూర్తి, దుగ్యల సమ్మయ్య,నూనె రంజిత్,జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రాంచందర్, గంగిడి మహేందర్ రెడ్డి,నియోజకవర్గ యువ మోర్చా మాజీ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్,యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు, ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, కార్యదర్శులు చేను నరేష్, మాస్ శివ, ముత్యాల శ్రీనివాస్, కోశాధికారి ఘౌటం నిశాంత్, కందికొండ ప్రభాకర్,అబ్బారబోయిన రాజు, యువ మోర్చా జిల్లా నాయకులు చిలువేరు అన్వేష్,కుసుమ భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ప్రధాని వాజిపేయి జన్మదిన వేడుకలు



**వరంగల్ సిటీ, డిసెంబర్ 25(ప్రజాజ్యోతి):**
వరంగల్ తూర్పు నియోజకవర్గం 28వ డివిజన్ లో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి 101వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ గందే కల్పన నవీన్ ఆధ్వర్యంలో గురువారం పిన్నవారి వీధి లో మాజీ ప్రధానమంత్రి, భారత రత్న, స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, డివిజన్ లోని పేద విద్యార్థికి 3000 రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగినది. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు గందే నవీన్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్ పేయి అనేక అడ్డంకులు, విపరీత పరిస్థితులు, సవాళ్లతో నిండిన రాజకీయ ప్రయాణాన్ని ధైర్యంగా ఎదుర్కొంటూ దేశ చరిత్రలో తొలి కాంగ్రెసేతర ప్రధానమంత్రిగా నిలిచిన అసాధారణ నాయకుడు అని అన్నారు. పార్లమెంటులో ఒక్క ఓటుతో ప్రభుత్వం పడిపోతే వెంటనే రాజీనామా చేసిన గొప్ప దార్శినికుడు, అదేవిధముగా మూడుసార్లు ప్రధానమంత్రిగా చేసిన మొదటి ప్రతిపక్ష నేత, ఐక్యరాజ్యసమితిలో తన వాగ్దాటితో పాకిస్తాన్ పై నిప్పులు చెరిగిన గొప్ప దేశభక్తుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గందే శ్రీనాథ్, బీజేపీ నాయకులు వరంగల్ జిల్లా రజక సెల్ కన్వీనర్ కొత్తపెల్లి రాజేష్, డివిజన్ అధ్యక్షులు రామిని కృష్ణ సుమన్ ఊట్ల అఖిల్, జూలూరి లోకేష్, పవన్, రాము, రమ్య, కళ్యాణి, కిరణ్, సదాశివుడు, విహారి, రామ్, సాయి, అఖిలేష్ మరియు డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రంగశాయిపేటలో ఘనంగా వాజిపేయి జన్మదిన వేడుకలు



**వరంగల్ సిటీ, డిసెంబర్ 25(ప్రజాజ్యోతి):**
భారతీయ జనతా పార్టీ ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు తాళ్లపెల్లి అర్జున్ ఆధ్వర్యంలో నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి 101వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజపేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతం పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక సభ్యులు, భారత పార్లమెంటులో అత్యంత ఎక్కువ కాలం సభ్యుడిగా పనిచేసిన వాజ్‌పేయి ఐదు దశాబ్దాలకు పైగా పార్లమెంటేరియన్‌గా ఉన్నారు. భారతదేశ అభివృద్ధికి కృషి చేశారని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు కందగట్ల సారంగపాణి, రామోజు మొహనా చారి, బక్కి రంజిత్, దూడ పరమేష్, ఆరె కార్తీక్, కర్నె వాసుదేవ్, దుబ్యాల అశోక్ మరియు పలువురు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్యనారాయణ స్వామి, అయ్యప్ప పూజ

### - హాజరైన బీజేపీ నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, గంట రవికుమార్

**వరంగల్‌సిటీ,డిసెంబర్25(ప్రజాజ్యోతి):** నగరంలోని రంగశాయిపేటకు చెందిన ప్రముఖ న్యాయవాది, సామాజికవేత్త, లయన్ శేర్ల అనిల్ కుమార్ స్వగృహంలో గురువారం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం మరియు అయ్యప్ప పూజ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గంట రవికుమార్, రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ అతిథులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్నె రవీందర్, బోరిగం నాగరాజ్, రఫీ, అయ్యప్ప మాలదారులు మిట్టపల్లి కపిల్, చలపతి, బుక్క నవీన్, కుమారస్వామి, సోమరాజం, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు..





# ఈద్గా, షాది ఖానా పనులు వేగవంతం

### నిరంతరం మైనార్టీల సంక్షేమం కోసం ఎమ్మెల్యే కృషి

### మైనార్టీ నాయకుల హర్షం


**ఖానాపూర్/డిసెంబర్ 25(ప్రజా జ్యోతి) :**
ఖానాపురం మండలం బుధరావుపేటలో ఈద్గా, షాది ఖానా పనులు వేగవంతం అవుతున్నాయి. ఎమ్మెల్యే చొరవతో కేటాయించిన సిడిఎఫ్ నిధులతో గత కొంత కాలంగా నిలిచిపోయిన పనులను కాంట్రాక్టర్ పూర్తి చేస్తున్నారు. ముస్లిం మైనార్టీ సంక్షేమమే ధ్యేయంగా బుధరావుపేట మైనార్టీ ముస్లింల పట్ల ప్రత్యేక దృష్టి సారించి, తమ సౌకర్యం కోసం ప్రత్యేక నిధులు కేటాయించిన ఎమ్మెల్యే పట్ల మైనార్టీ వర్గాలు హర్షం ప్రకటిస్తున్నారు.





# భూపాలపల్లి ఎమ్మెల్యేను కలిసిన వోల్వో డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 25:**
భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ను గురువారం ఓసి 3,ఓసి 2,వోల్వో డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు కార్మికులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాము అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ కార్మికులకు ఎలాంటి సమస్యలు వున్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మాచెర్ల కనకయ్య ఉప అధ్యక్షులు బుర్ర శంకర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి ధీడ్డీ బాలకృష్ణ గండు దేవేందర్ తొగరు అశోక్ బండారి సురేందర్ బండారి నాగరాజు ఉపేందర్ రాజు లక్ష్మినారాయణ శ్రీనివాస్ ఓసి3 ఓసి2 నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మారెడ్డి పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా కాంతాల సమ్మిరెడ్డి

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 25:**
గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా కాంతాల సమ్మిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ లు గ్రామ శాఖ అధ్యక్షునిగా నియమించారు.తనపై నమ్మకం ఉంచి గ్రామ శాఖ అధ్యక్షునిగా నియమించిన ఎమ్మెల్యే సత్యనారాయణ రావు,జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్,మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ లకు ఆయన కృతజ్ఞత తెలియజేశారు.తనకు అప్పగించిన బాధ్యతకు కట్టుబడి పార్టీ అభివృద్ధి కొరకు పాటుపడతానని,ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ చేరేలా తను వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు సమ్మిరెడ్డి నియామకం పట్ల గ్రామస్తులు పలువురు హర్షం వ్యక్తం చేశారు.



# భద్రాద్రి రాములవారి వైకుంఠ ఏకాదశి వాల్పోస్టర్ రామకోటి పుస్తకాల అవిష్కరణ

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 25:**
శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానము భద్రాచలం వారి వైకుంఠ ఏకాదశి అధ్యయ నోత్సవం వాల్ పోస్టర్ రామకోటి పుస్తకాలను శ్రీ రామదాసు భక్తి మండలి చెల్పూర్ ఆధ్వర్యంలో కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చిట్టప్రగడ శ్రీ ప్రకాష్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది. కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ఛీఫ్ ఇంజనీర్ శ్రీ ప్రకాష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఆ సీతారాముల ఆశీస్సులతో అందరూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ఎస్ఈ లు మురళీమోహన్ రామ్ ముత్యాలరావు పాల్గొన్నారు శ్రీరామదాసు భక్తి మండలి భద్రాచలంలో జరిగే ఈ ఉత్సవాల కు సంబంధించిన ఆహ్వాన పత్రికలను సీఈ ఎస్ ఈలకు అందించారు.



# తరిగొప్పుల మండల అభివృద్ధికి కొత్త దిశ

## ఎంపీతో భేటీ అయిన తరిగొప్పుల సర్పంచ్ అర్జుల జ్యోతి మధుసూదన్ రెడ్డి



**తరిగొప్పుల, డిసెంబర్ 25( ప్రజాజ్యోతి):**
తరిగొప్పుల గ్రామ శాఖ అధ్యక్షుడు పందుగ కనకయ్య ఆధ్వర్యంలో తరిగొప్పుల గ్రామ సర్పంచ్ అర్జుల జ్యోతి మధుసూదన్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా తరిగొప్పుల మండలంలో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులపై సర్పంచ్ మధుసూదన్ రెడ్డి ఎంపీతో విస్తృతంగా చర్చించి, మండల కేంద్రం అభివృద్ధికి సహకరించాలని వినవించారు. దీనికి స్పందించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సంబంధిత మంత్రితో చర్చించి అవసరమైన నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిచిన సర్పంచ్ అర్జుల జ్యోతి మధుసూదన్ రెడ్డిని ఎంపీ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ అర్జుల జ్యోతి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, తరిగొప్పుల మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని తెలిపారు. రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల్లో ఎలాంటి లోటు లేకుండా పనిచేస్తామని, ఎంపీ సహకారంతో పెండింగ్ పనులకు త్వరలోనే నిధులు తెచ్చేలా కృషి చేస్తామని చెప్పారు. ప్రజల నమ్మకానికి తగిన విధంగా నిజాయితీగా, పారదర్శకంగా పాలన అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా జనరల్ సెక్రటరీ బ్యాంగి శివకుమార్, జనగామ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు మూడవత్ సంపత్, తరిగొప్పుల మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కల్వరాజు, యువజన నాయకుడు ఎడెల్లి రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ను కలిసిన రజక సహకార సంఘం



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 25:**
గణపురం మండల కేంద్రానికి చెందిన రజక సహకార సంఘము భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారిని కలిసి రజకుల ఇలవేల్పు మడేల్లాయ్య గుడి రజక కమ్యూనిటీ హాల్ గురించి ఎమ్మెల్యే గారికి వినతి పత్రం ఇవ్వగ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈకార్యక్రమంలో రజక సహకార సంఘం గౌరవ అధ్యక్షులు వైనాలా వెంకటేశ్వర్లు పెద్దమనుషులు పసునూటి వెంకన్న ఎన్నిండ్ల సమ్మయ్య వైనలా భాస్కర్ పసునూటి రాజు నేరెళ్ల సారయ్య సభ్యులు పసునూటి శంకర్ నేరెళ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ ను సన్మానించిన అంబేద్కర్ యువజన సంఘము

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 25:**గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గణపురం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కటుకూరి రాధిక శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఒరుగంటి కృష్ణ వార్డు సభ్యులు తిక్క సంపత్,దూడపాక గీత, తిరుపతి,అంబేద్కర్ సంఘ వ్యవస్థాపకులు దూడపాక శంకర్ కట్ల శంకరయ్య లను శాలువాతో ఘనంగా సన్మానించరు శిథిలమైపోతున్న అంబేద్కర్ భవనంను పునర్ నిర్మించుట కొరకు నూతన సర్పంచి నాయకులు సహకరించగలరని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వడ్లకొండ నారాయణ గౌడ్ తాళ్లపల్లి యాదగిరి ఇమ్మడి వెంకటేశ్వర్లు చిలువేరు దయాకర్ మూల రఘు జన్నె పవన్ మచ్చిక రక్షిత్ బొడిగ శివ జన్నె రాజు నారగాని శ్రీధర్ పాల్గొన్నారు.



# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు పాల్గొన్న

**హసన్‌పర్తి,డిసెంబర్-25(ప్రజాజ్యోతి) :**హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండల కేంద్రంలోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏసు ప్రభువు ఆజ్ఞ లేకుండా ఈ పండుగ రోజున ఈ చర్చికి రావడం సాధ్యం కాదని పేర్కొన్నారు. అన్ని మతాలను గౌరవిస్తూ ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించిన యేసుక్రీస్తు జన్మదినాన్ని క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ప్రశంసనీయమన్నారు. యేసు బోధించిన ప్రేమ, కరుణ, సహనం, మానవత్వం మనందరికీ మార్గదర్శకమని తెలిపారు.ప్రజల ప్రేమాభిమానాలు, దేవుని కృపతో ఎమ్మెల్యేగా ఎన్నికై రెండేళ్లు విజయవంతంగా పూర్తి చేసుకున్నానని చెప్పారు. ఏసు ప్రభువు ఆశీస్సులతో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. చివరగా క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ మరోసారి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, దైవజనులు, దైవసేవకులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేయాలి

**-భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంత ఉత్సవాల పిలుపు**

**-భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి**




**హసన్‌పర్తి,డిసెంబర్-25(ప్రజాజ్యోతి):**
దేశంలో వీరోచిత విప్లవాల చరిత్రను కలిగి, అనేక త్యాగాలు చేసి, నిర్బంధాలు, జైళ్లు, రాజద్రోహ కేసులను ఎదుర్కొంటూ ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి అన్నారు. ప్రజాస్వామిక, ఆర్థిక, రాజకీయ, సామాజిక హక్కుల సాధనలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. హసన్‌పర్తి మండలంలోని మడిపల్లి, జయగిరి, అనంతసాగర్ గ్రామాల్లో గురువారం సిపిఐ శత వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఎర్రజెండాలను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, జనవరి 18న ఖమ్మంలో జరగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంత ఉత్సవాల బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు దేశ నలుమూలల నుంచి ఐదు లక్షల మంది హాజరవుతారని, నలభై ఐదు దేశాల నుంచి కమ్యూనిస్టు నాయకులు, లౌకిక వామపక్ష పార్టీల నేతలు పాల్గొంటారని తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, రాజ్యాంగం సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని విమర్శించిన వారిపై దేశద్రోహ ముద్ర వేస్తూ కేంద్ర పాలకులు అప్రకటిత అత్యవసర పరిస్థితిని అమలు చేస్తున్నారని ఆరోపించారు. సిపిఐ వందేళ్ల సుదీర్ఘ పోరాట చరిత్రను నెమరు వేసుకుంటూ, భవిష్యత్ ఉద్యమాలకు దిశానిర్దేశం చేసే వేదికగా జనవరి 18న జరిగే బహిరంగ సభ నిలవనుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీకేఎంయూ జాతీయ నాయకులు మోతే లింగారెడ్డి, హనుమకొండ జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు నేదునూరి రాజమౌళి, జయగిరి గ్రామ శాఖ కార్యదర్శి గడ్డం చంద్రమౌళి, మడిపల్లి గ్రామ శాఖ కార్యదర్శి జక్కుల అశోక్, సాంబరాజు, అనంతసాగర్ శాఖ కార్యదర్శి గిన్నారపు రాజు, సీనియర్ నాయకులు నాంపల్లి లక్ష్మయ్య, నేదునూరి రామచందర్, దుస్సా వెంకటేశ్వర్లు, ముద్రబోయిన రాజు, పూరి రాము, బుర్ర వెంకటేశ్, గౌడ్ ప్రవీణ్ కుమార్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.


# టి ఆర్ పి మండల యూత్ అధ్యక్షుడుగా సాయికుమార్




**శాయంపేట డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :.**
తెలంగాణ రాజ్యాధికార పార్టీ శాయంపేట మండల యూత్ అధ్యక్షుడుగా సాయికుమార్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు హన్మకొండ జిల్లా అధ్యక్షుడు బత్తినీ వెంకటేష్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ కులస్తులు స్వచ్ఛందంగా పార్టీలోకి చేరినట్టు తెలిపారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ తెలంగాణ రాష్ట్రంలో 2025 సంవత్సరంలో ఏర్పడిన ప్రాంతీయ పార్టీ అని అన్నారు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీ రిజర్వేషన్లు రాజాధికారం సాధన ధ్యేయంగా ఈ పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బగ్గి రాజు, హన్మకొండ జిల్లా కార్యదర్శి చిలుక గోపి,రాజేందర్, అబ్దుల్, శేషికుమార్, గణేష్, నాగసాయి,జగదీష్,బాలకృష్ణ, అశ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి వేడుకలు

**పట్టణ శాఖ అధ్యక్షుడు కొలకాని రాజు**




**జమ్మికుంట, డిసెంబర్25 ( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్ పేయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్ పేయి చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా కొలకాని రాజు, ఆకుల రాజేందర్ మాట్లాడుతూ... వాజపేయి గొప్ప కవిగా, దేశభక్తుడిగా, దేశం కోసం అహర్నిశలు శ్రమించి దేశం కోసం సేవ చేసిన మహనీయులు, రాజకీయ నాయకులలో అజాత శత్రువు గా పేరుగాంచిన అటల్ జీ గారని కొనియాడారు. ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయని, పార్టీలు ఏర్పడతాయి, కనుమరుగవుతాయని దేశం మాత్రం శాశ్వతంగా ఉంటుందని అటల్ జీ అన్నారని గుర్తు చేశారు. అణు పరీక్షలు చేయొద్దని అమెరికా లాంటి దేశాలు హెచ్చరించిన అణు పరీక్షలు చేసి దేశ సత్తాని ప్రపంచ దేశాలకు చూపించారని, పాకిస్థాన్ పై 1999లో కార్గిల్ యుద్ధంలో వాజపేయి హయాంలో గెలిచామని, భావితరాలకు అటల్ జీ జీవితం స్ఫూర్తి అని కొనియాడారు, భారతరత్న అటల్ బీహారి వాజ్పేయి జయంతి రోజున సుపరిపాలన దినోత్సవం కేంద్రప్రభుత్వం ప్రకటించిందన్నారు. అటల్ జి ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కైలాసకొటి గణేష్, రాజేష్ ఠాకుర్, మాచనపల్లి ఉపసర్పంచ్ రమేష్ యాదవ్, బచ్చు శివకుమార్, ఇటుకాల స్వరూప, గంగాభవాని, బూరుగుపల్లి రాము, తూడి రవిచందర్, వేముల జగన్, ఉడుగుల మహెందర్, కురిమిళ్ళ అశోక్, రామస్వామి, ముకుందా సుధాకర్, యాంసాని సమ్మయ్య, మురికి మహేష్, బొజ్జ శరత్, నాగపూరి విజయ్, దొడ్డే వేణు, ముదాం సురేష్, సిరియాల విజయ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ

**- పంపిణీ చేసిన ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
క్రిస్మస్ సందర్భంగా భూపాల్ పల్లి జిల్లా పోలరం గ్రామం చర్చిలో తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ గురువారం 26 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా సేన వ్యవస్థాపకుడు బొమ్మ కంటి రమేష్ వర్మ మాట్లాడుతూ..ఈరోజు ఏసు క్రీస్తు ఒక జన్మదినం మాత్రమే కాదని,ఇది ఒక త్యాగం మొదలైన రోజు అనిఅన్నారు. స్వర్ణంలోకాదుసింహాసనంలో కాదు,ఒక పశువుల తొట్టిలో ప్రేమగా జన్మించిన ఏసు ఈ లోకానికి ఒక ప్రశ్న వదిలి వెళ్లాడని,మీరు ప్రేమతో జీవిస్తున్నారా..అన్యాయాన్ని ఎదుర్కొన్నా మౌనంగా నిలిచిన ఏసుక్రీస్తు.ద్వేషానికి ప్రతిగా క్షమను నేర్పాడు. సిలువ మీద బాధపడ్డా, మనుషులపై ప్రేమను వదలలేదు. ఈ క్రిస్మస్ మనల్ని ప్రశ్నించాలి. మనం వెలుగు వైపు నడుస్తున్నామా..లేదా చీకటిలోనే అలవాటు పడ్డామా..ఏసు సందేశం స్పష్టం చేశారు.మతం కాదు మానవత్వం,భయం కాదు ప్రేమ,హింస కాదు క్షమ.ఈ పవిత్ర దినం మీ జీవితాల్లో నిశ్శబ్ద శాంతిని,మీ హృదయాల్లో దైవ ఆశను,చర్యల్లో నిజమైన మానవత్వాన్ని నింపుకుని ఉంటే ఏసుక్రీస్తు ఆశీస్సులు ఉంటాయని అన్నారు.

# అనంతసాగర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం - ఒకరి మృతి



**హసన్‌పర్తి,డిసెంబర్-25(ప్రజాజ్యోతి):**
హసన్‌పర్తి మండలం అనంతసాగర్ క్రాస్ రోడ్డు వద్ద గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో చింతలపల్లి గ్రామానికి చెందిన చందుపట్ల విద్యాసాగర్ మృతి చెందాడు. హనుమకొండకు పాల ప్యాకెట్లను సరఫరా చేసేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో వెనుక నుంచి వచ్చిన పెట్రోలు ట్యాంకరు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విద్యాసాగర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదంతో రోడ్డుపై చిందర వందరగా పడిన పాలలో రక్తం కలిసిపోవడంతో హృదయ విదారక దృశ్యం నెలకొంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఘనంగా మడలేశ్వర స్వామి బోనాలు వార్షికోత్సవం

**ముస్తాబాద్, డిసెంబర్ 25( ప్రజా జ్యోతి ):**
ముస్తాబాద్ మండల కేంద్రంలో శ్రీ మడలేశ్వర స్వామి దేవాలయంలో గురువారం రోజున బోనాలు వార్షికోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా పూలతో అలంకరించగా, ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు సంప్రదాయ వేషధారణలో బోనాలు సమర్పిస్తూ, డప్పు చప్పుళ్లు, పోతరాజుల నృత్యాలతో ఊరేగింపులు నిర్వహించగా, గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది.